క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధిపీడితులకు రెండవ విడత పౌష్టికాహార సరుకులను ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చిక్కాల లక్ష్మీసుధ, డాక్టర్ వేముల ప్రియాంక పంపిణీ చేశారు. క్షయవ్యాధి పీడితులు మనోధైర్యంతో ప్రభుత్వం అందించే వైద్య సలహాలు, మందులు వాడుకుంటూ పోషకాహార విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ పల్లెకొండ రవికుమార్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, పీహెచ్ఎన్ కోటేశ్వరి, పఠాన్ ఉందాద్ఆలీఖాన్, షేక్ మస్తాన్ బీ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. భారతీయ స్టేట్ బ్యాంక్ వారి సౌజన్యంతో పోషకాహార ప్యాకెట్స్ 13 మందికి ఆరు నెలలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సురేంద్ర ఎంటర్ ప్రైజెస్ అధినేత రంగా బాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లాడ్జిసెంటర్ నందు పాదచారులకు, వాహనదారులకు మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని 5వ రోజు చేపట్టారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ గుంటూరు సిటీ ప్రెసిడెంట్ రంగా మురళీకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి పాదచారులకు, వాహన దారులకు మజ్జిక అందజేశారు. ఈ సందర్భంగా రంగా మురళీకృష్ణ, బాలకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఆ చలివేంద్రాల ద్వారా మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. రోజుకు 2వేల మందికి మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 40రోజులు పాటు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వాసవి క్లబ్ వనితా స్టార్స్ (కనకదుర్గా), వాసవి క్లబ్ సిటీ యూత్ (రంగా ఆదినారాయణ),వి.వైశ్య సువర్ణ గుంటూరు (పి.క్రాంతి, సీహెచ్.సంతోష్, పి.సుధీర్)లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల చిన కోటేశ్వరరావు, కొప్పుల శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, మారీసుపేట యన్సిఆర్యం ఉన్నత పాఠ శాలలో తెనాలి, కొల్లిపర మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం తెనాలి మండల విద్యాధికారి డా.యం. లక్ష్మీనారాయణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రశిక్ష కోఆర్డినేటర్ అమరావతి యస్పిడి ఆదేశాల మేరకు సపోర్టింగ్ ఆఫ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ యస్ఎఎల్టి కార్యక్రమంలో భాగంగా ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చూపడుతున్న నాడు నేడు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్ని నిర్వహించారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ ఏడుకొండలు, ఉన్నం ప్రసాద్, డైట్ కళాశాల లెక్చరర్, తెనాలి, కొల్లిపర మండల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం భవిష్యత్ తరాలకు నష్టం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వయం పోషకత్వానికి, ఉద్యోగ కల్పనకు, దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించేందుకు స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయటం భవిష్యత్ తరాల వారికి నష్టం జరుగుతుందని ప్రముఖ విద్యావేత్త ఎస్.రవిబాబు అన్నారు. మంగళవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ప్రైవేట్ పెట్టుబడిదారులకు అప్పగించబడుతున్న ప్రభుత్వ సంస్థలు' అనే అంశంపై మేధావులు, విశ్లేషకులతో చర్చ జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ నేడు దేశంలోని స్వదేశీ పెట్టుబడిదారుల నుంచి విదేశీ పెట్టుబడిదారుల వరకు భారత్లోని జాతీయ వనరులుపై, ప్రభుత్వ రంగ సంస్థలుపైన ఆధిపత్యం కోసం అర్రులు చాస్తున్నాయని ఆరోపించారు. నేటి ప్రభుత్వ విధానాలకు వారికి పూర్తిగా అనుకూలంగా ఉన్నాయన్నారు. విశ్లేషకులు ఆర్వీ సింగరయ్య మాట్లాడుతూ పూర్వ ప్రధానులు నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు కొత్తకొత్త ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి రిజర్వేషన్ల ద్వారా వాటిలో ఉద్యోగాలు కల్పించి సామాజిక సమతుల్యాన్ని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ల ప్రసాదరావు, కొండా శివరామిరెడ్డి, ఆర్.వెంకటరత్నం, ఎల్.మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

కేఎల్యూ విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 22, 23 తేదీలలో గుంటూరు జిల్లాలోని కార్తికేయ డిఫెన్స్ అకాడెమీలో జరిగిన 9వ ఏపీ ఇంటర్ సీనియర్ జిల్లా స్థాయి వుషు చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని కేఎల్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న ముగ్గురు విద్యార్థులు వివిద రకాల పతకాలు సాదించారు. దీంతో విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు విద్యార్థులను అభినందించారు. గుంటూరుకు చెందిన ఎం.గోపిచంద్ వర్సిటీలో సివిల్ ఇంజనీరంగ్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, కృష్ణా జిల్లాకు చెందిన డి.ఆదిత్య ఎంబీఏ మొదటి సంవత్సరం, ఎం.బ్రహ్మేంద్ర ట్రిపుల్ఈ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వీసీ డాక్టర్ ఎన్.వెంకటరామ్, పాల్గొని విద్యార్థులను అభినందించారు.

పాస్పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, స్తంభాలగరువు, రామాలయం దగ్గర, డోరు నెం.7-1-31రు కాపురస్తులు **ఉప్పలపాటి కుటుంబరావు** గారి కుమారుడు **ఉప్పలపాటి వెంకటరావు (సెల్:7993321326)** అను నేను నా పేరిట గల **పాస్పోర్ట్** నెం.**L080487** ఒరిజినల్ను ది.**18-04-2023**న కలెక్టరేట్ నుండి చుట్టుగుంట సెంటర్కు ఆటోలో వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. సదరు పాస్పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, బారా ఇమాం పంజా, గ్రీన్ లాన్ ఇంగ్లీష్ మీడియం స్కూలు దగ్గర, డోరు నెం. 18-19-23రు కాపురస్తులు (లేటు) మొహమ్మద్ **ఫజ్లుల్లా ఫారుఖి** గారి భార్య **జాకీరున్నిసా (సెల్ : 9542675567)** అను నేను నా పేరిట గల **పాస్పోర్ట్** నెం. **L7089385** ఒరిజినల్ను ది.**15-10-2022**న నా ఇంటి వద్ద నుండి చౌత్రా సెంటర్కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. సదరు పాస్పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, లాలాపేట, పసుమర్తివారి వీధి, డోరు నెం.22-10-105రు కాపురస్తులు **సకల బాల సాంబశివరావు** గారి కుమారుడు **సకల బాలచందర్ (సెల్ : 7981184879)** అను నేను నా మైనర్ (17 సం॥లు) కుమార్తె అయిన **SAKALA ASHLEY** పేరిట గల **పాస్పోర్ట్** నెం. **M3962645** ఒరిజినల్ను జేబులో పెట్టుకుని ది.**14-04-2023**న నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నుండి నా ఇంటికి వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పోగొట్టుకున్నాను. సదరు పాస్పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు సిటీ,విద్యానగర్, 2వ లైను, హిమజఎన్క్లేవ్, ఫ్లాట్ నెం.108 కాపురస్తులు కొత్తూరి రాజలక్ష్మయ్య గుప్త, తండ్రి. లేటు భాస్కరరావు గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు M/s. ప్రకాష్ ఆగ్రోస్ ట్రేడర్స్ వారి కృష్ణ ప్రకాశ్ కాటన్ జిన్నింగ్ మిల్, కమ్మ శేషయ్య గ్రౌండ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు నందు అద్దెకు వుంటున్నాడు నాక్లయింటు యొక్క అద్దె కాలము ముగియక మునుపే సదరు ఫరమ్యొక్క యజమాని అయిన ప్రవీణ్ జోయ్ మారినేడి గారు నాక్లయింటును బలవంతంగా ఖాళీ చేయించాలని ప్రయత్నం చేయుచున్నందున నాక్లయింటు సదరు ఫరమ్ మేనేజింగ్ పార్ట్నర్ వగైరాలపై మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు నందు ఓ.యస్. నెం.296/2018గా దావా దాఖలు చేసి సదరు దావాలో ఐ.ఏ.నెం.438/ 2018గా ఇంజంక్షన్ ఆర్డర్ను సదరు ఫరమ్యొక్క యజమాని వగైరాలు ఎవరూ కూడా నాక్లయింటు యొక్క హక్కులను బంగపరచ కుండా ఉత్తర్వులను పొంది యున్నారు. అంతే కాక నాక్లయింటు సదరు ఫరమ్ విషయమై Debts Recovery Tribunal విశాఖపట్టణం నందు యస్.ఏ. 275/2019గా దాఖలు చేయగా ప్రస్తుతం అది నిల్వలో ఉన్నది. ఇట్టి స్థితిలో పై విషయాలను మరుగుపరచి సంస్థ యజమాని అయిన ప్రవీణ్ జోయ్ మారినేడి గారు షెడ్యూలు ఆస్తిని ఇతరులకు బదలాయించుటకు ప్రయత్నము చేయుచున్నట్లుగా తెలియ వచ్చినది. అట్టి బదలాయింపులు వగైరాలు నాక్లయింటు హక్కులను భైండుచేయ జాలవని అట్టి చర్యలకు పాల్పడిన వారిపై నాక్లయింటు చట్టప్రకారం సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనెదరని యావన్మందికి తెలియ జేయడమైనది.

మొగల్ కాలేషా బేగ్, న్యాయవాది.
సాంబశివపేట, గుంటూరు. సెల్ నెం.9393056001

ప్రజా విశ్వాసం కోల్పోయిన మోదీ: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. ప్రచార భేరి కార్యక్రమాన్ని గుంటూరులోని స్వర్ణభారతి నగర్, మిషన్ ఫారం తదితర ప్రాంతాల్లో సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు కోట మాల్యాద్రి, కె.నళినీకాంత్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఇచ్చిన అనేక హామీలు నెరవేర్చక కేవలం మాటల మూటలుగానే మిగిలిపోయాయన్నారు. యావత్ భారతదేశ ప్రజానీకం నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని, ప్రజలు పడుతున్న బాధలు ఎప్పుడు తీరుతాయని 2024లో రాబోయే ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. మతసామరస్యంతో విరజిల్లే భారతదేశం నేడు కులం, మతం, ప్రాంతం అంటూ విభేదాలతో కొట్టుమిట్టాడుతుందని, బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపితేనే దేశంలో మతసామరస్యం సాధ్యమన్నారు. ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని దేశ రక్షణ కోసం ప్రజల సౌభాగ్యం కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీల పోరాటాలను ఆదరించాలని ఎర్రజెండాలతో ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నూతలపాటి చిన్న, ఆకిటీ అరుణ్ కుమార్, ఆకిటీ రామచంద్రుడు, జంగాల చైతన్య, గోగినేని వెంకట్రావు, పూజ భార్గవ్, సీపీఎం నాయకులు శ్రీనివాసు, ఖాసీం వలి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై దాడులు మానుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : పాఠశాల విద్యారంగంలో ఏళ్ళ తరబడి పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించకుండా అన్నింటికీ ఉపాధ్యాయులే బాధ్యులని అవమానకరంగా మాట్లాడుతున్న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్ తెలిపారు. పాఠశాలల పర్యవేక్షణ పేరుతో వ్యవహరిస్తున్న వ్యవహార శైలికి వ్యతిరేకంగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల రిబ్బనులు ధరించి పాఠశాలలకు, మూల్యాంకనా కేంద్రాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బసవలింగారావు మాట్లాడుతూ అధికారులు పర్యవేక్షణ పాఠశాలలను బలోపేతం చేయాలి తప్ప బలిపీఠ పైకి పంపకూడదన్నారు. గత 5,6 నెలలుగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలను సందర్శిస్తూ వ్యవస్థాగత లోపాలను గుర్తించకుండా ఉపాధ్యాయుల ముందు జిల్లా విద్యాశాఖ అధికారులను, విద్యార్థుల ముందు ఉపాధ్యాయులను కించపర్చడం, వాటి వీడియోలను సామాజిక మాధ్యమాలలో పంపి ప్రభుత్వ పాఠశాలలను చులకన చేయడం పరిపాటిగా మారిందన్నారు. దీతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠ శాలలపై హేయ భావం ఏర్పడి ప్రైవేట్ బాట బట్టే అవకాశం ఉందన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపే శాస్త్రీయ విద్యకు పునాది వేయాల్సింది పోయి సినిమా పక్కీలో పదుల సంఖ్యలో వాహనాలతో పరీక్షల సమయంలో పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులను భయాందోళనకు గురిచేయడం సరైనది కాదని అన్నారు.

'రెగ్యులర్'గా మోసపోతున్నాం: వెలుగూరి

విశాలాంధ్ర-గుంటూరు : ఉద్యోగ వర్గానికి ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం, డిమాండ్ల సాధన కోసం పోరాటమే ఏకైక మార్గమని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి రెగ్యులర్గా మోసపోతూనే ఉన్నామని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తమను వంచనకు గురిచేశారని కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమంలో భాగంగా మంగళవారం గుంటూరులో కాంట్రాక్టు ఉద్యోగులు స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ రాష్ట్ర ట్రెజరర్ మురళీకృష్ణ, గుంటూరు జిల్లా అధ్యక్షుడు సంగీతరావు, సెక్రటరీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టు విధానంలో శ్రమ దోపిడీ మినహా ఉద్యోగులకు మిగిలిందేమీ లేదని అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట వెనకడుగు వేసిందని, ఇది కాంట్రాక్టు ఉద్యోగులకు శాపంగా మారిందని వారు పేర్కొన్నారు. అందరికీ సమాన పని ఉన్నప్పుడు వేతనంలో మాత్రం వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా జీవో నంబర్ 27 రద్దు చేసి కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం నింపాలని కోరారు. లేదంటే ఏపీజేఏసీ అమరావతి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు మరింత ఉద్యమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, ఆర్టీసీ పీటీడీ ఎంప్లాయిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.విజయ్ కుమార్, రాజేష్ కన్నా, యూపీఎస్ అమరావతి నాయకులు ఆసిఫ్, ఆచారి, మణిబాబు శ్రీనుబాబు, భాస్కర్, నాగేశ్వరరావు, కాజా, రత్నాకర్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి దుర్గాప్రసాద్, తెనాలి ఔట్సోర్సింగ్ నాయకులు, 2002 డీఎస్సీ కాంటాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ తోట చిన్న బ్రహ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ గవర్నమెంట్ హాస్పిటల్ కాంటాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలి, శ్యామ్ ప్రసాద్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు, లక్ష్మీ మాధురి, జిల్లా అధ్యక్షులు ఏపి వర్క్, ఆర్ట్ అండ్ పీఈటీ యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు.

కళారంగ అభివృద్ధికి కృషి చేసిన నాగళ్ళ

విశాలాంధ్ర-తెనాలి : కళలకు కళాకారులకు సాహిత్యా రంగాలకు నిలయమైన తెనాలిలో తన జీవితాంతం కళారంగ అభివృద్ధికి నాగళ్ళ దుర్గాప్రసాద్ చేసిన కృషి చిరస్మరణీయమని తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ నివాళులు అర్పించారు. తెనాలి పట్టణంలో బుర్రిపాలెం రోడ్డులో ప్రజ్వలిత వ్యవస్థాపకుడు మాజీ తెనాలి పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షుడు నాగళ్ళ దుర్గాప్రసాద్ కాంస్యవిగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆయన మాట్లాడారు. నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే శివకుమార్, ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావులు ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం కళాకారులు, కళాభిమానులు ర్యాలీగా కొత్తపేట తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రానికి చేరుకొని అచట దుర్గాప్రసాద్ జయంతి సభ జరిగింది. ఈ సభకు ప్రముఖ కవి విద్యావేత్త ముప్పా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ యువతను కళారంగం పట్ల ఆకర్షితులను చేయుటలో దుర్గాప్రసాద్ నిరంతర కృషి చేశారన్నారు. దుర్గాప్రసాద్ చిత్రపటానికి ఆయనతో పాటు తెనాలి చైర్పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీం పూలమాలలు వేసి జోహార్లర్పించారు. తెలంగాణా సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ తెనాలి వారసత్వాన్ని, సాహిత్యాన్ని భావితరాలకు అందజేయడంలో దుర్గాప్రసాద్ విజయవంతమయ్యాడని చెప్పాడు. కళలను, కళాకారులను బ్రతికించుకోవడానికి ప్రభుత్వాలు సహకారం అందించాలని ఆ కార్యాన్ని దుర్గాప్రసాద్ చేపట్టారని చెప్పారు. తెలంగాణా ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ కళారంగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు వ్యాపకంగా కడవరకు దుర్గాప్రసాద పనిచేశారని కొనియాడారు. కవి నగ్నముని మాట్లాడుతూ తెనాలిని ప్రపంచ నలుమూలలా ఉన్న తెలుగువారితో అనుసంధానం చేశారని శ్లాఘించారు. నటుడు వై.యస్.కృష్ణేశ్వర్, విరసం అరసవల్లి కృష్ణ, రచయిత పాటిబండ్ల ఆనందరావు, ఒంగోలు జిల్లా పరిషత్ పూర్వ చైర్మన్ ఈదర హరిబాబు, వివేక సర్వీస్ సొసైటి ప్రతినిధి అంబటి మురళీకృష్ణ, రమణరావు, రావినూతల శ్రీరామమూర్తి, కొండపల్లి పవన్, నాగళ్ళ సతీమణి రాజేశ్వరి తదితరులు మాట్లాడారు.

పోలీస్స్టేషన్లను తనిఖీ చేసిన అర్బన్ ఎస్పీ

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు అర్బన్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ అడిషనల్ ఎస్పీతో కలిసి మంగళగిరి పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఇటీవల పోలీస్ స్టేషన్లో దొంగలు పడిన ఘటనపై ఆరా తీశారు. స్టేషన్లో నిల్వ ఉంచిన గంజాయి నిల్వలు వివరాలు అడిగి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అడిషనల్ ఎస్పీకి ఆదేశాలు ఇచ్చారు. తనిఖీలు అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పురపాలక సంఘం, మలేరియా ఫైలేరియా యూనిట్ల ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మంగళవారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ ఖాలేదా నసీం మాట్లాడుతూ మలేరియా వలన జరిగే నష్టాలు, దానిని నివారించేందుకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రతను గురించి వివరించారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించి వీధులు పరిశుభ్రంగా ఉంచుకొని క్రిమికీటకాలు చేరకుండా ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ కమీషనర్ యం.జశ్వంతరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని కాలువల్లో చెత్త చెదారం వెయ్యడం వలన నీటి పారుదల ఆగి దోమలు పెరుగుటకు ఆవాసాలుగా తయారవుతాయని ప్రజలు గ్రహించి పరిశుభ్రతను పాటించాలన్నారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా॥ హెలెన్ నిర్మల మాట్లాడుతూ ప్రజల అవగాహనతోనే వ్యాధులకు గురికాకుండా ఉండవచ్చని చెప్పారు. పనికి రాని వస్తువులను ఇండ్లలో నిలువ ఉంచకూడదని, ఎప్పటికప్పుడు వాటిని గమనిస్తూ ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ గొడవర్తి సాయిహరేరాం, శానిటరి ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, నందులపేట వైద్యాధికారి బిబి జాన్, శ్రీనివాస్, వంగల పున్నారెడ్డి, ఎస్.ఉమాకాంత్, శ్రీలక్ష్మీనరసయ్య, సైదులు, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు. గాంధీచౌక్ సెంటర్లో ఆశావర్కర్లు, వాలంటీర్లు, ప్రజలు మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు.

పంట కాల్వలను కలుషితం చేయ్యొద్దు

విశాలాంధ్ర-తాడేపల్లి: నగరపాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి కార్యాలయంలో నగరపాలక సంస్థ అధికారులతో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆర్కేలు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ప్రధానంగా తాగునీరు సాగునీరు నగర ప్రజల భద్రత, ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. తాడేపల్లి ప్రాంత ప్రజలకు నేరుగా కృష్ణా నది నుండి మంచి నీరు అందించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. ఉన్న మంచినీటి పైప్లైన్ల వివరాలు అందజేయాలని, అలాగే అవసరమైతే నూతన పైప్ లైన్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఎంటీఎంసి కమిషనర్ శారదా దేవి, తహసీల్దార్ ఎం.నాగిరెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాల స్వామిరెడ్డి, పాల్గొన్నారు.

రమేష్ హాస్పిటల్స్లో విజయవంతంగా 'మైట్రా క్లిప్' చికిత్స

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డెబ్బై ఎనిమిది సంవత్సరాలు కలిగిన పేషంట్ విపరీతమైన ఆయాసంతో..పైకి లేవలేని స్థితిలో గత శని వారం గుంటూరు రమేష్ హాస్పిటల్స్కు వచ్చారు. గతంలో ఆ పేషంట్కు క్యాన్సర్ చికిత్స, గుండె రక్తనాళాలకు స్టెంట్ యాంజి యోప్లాస్టీ నిర్వహించారు. అయితే రమేష్ హాస్పిటల్ వారు ఆ పేషంట్కు గుండె వైద్య పరీక్షలు నిర్వహించగా గుండె కవాటమైన మైట్రల్ వాల్కు లీక్ అవుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే పేషంట్ వయస్సు... అనారోగ్య సమస్యలు... గతంలో జరిగిన వైద్య చికిత్సలు.. వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సకు సహ కరించనందున ఇన్వేజివ్ పద్ధతిలో నిర్వహించే 'మైట్రా క్లిప్' చికిత్స ఉపకరిస్తుందని రమేష్ హాస్పిటల్స్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగశ్రీ హరిత పేషంట్ కుటుంబ సభ్యులకు వివరించారు. అయితే సాధారణంగా మైట్రల్ వాల్వ్ లీక్ గుండె పోటు వలన గానీ, కవాట నిర్మాణంలో తలెత్తే లోపాల వలన గానీ సంభ విస్తుంటాయన్నారు. ఇటువంటి రోగులలో ఓపెన్ హార్ట్ ద్వారా వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్స కానీ... మందులతో కానీ 99శాతం సత్ఫలితాలు ఇవ్వవని, ఈ వ్యాధితో జీవన కాల వ్యవధి కూడా రెండు నుంచి మూడు సంవత్సరాలు మాత్రమే ఉంటుందన్నారు. గతంలో ఇటువంటి లక్షణాలున్న పేషంట్లకు ఎటువంటి ప్రత్యా మ్నాయ చికిత్స వైద్య విధానాలు అందుబాటులో ఉండేవి కావని, అయితే ఇప్పుడొచ్చిన అత్యాధు నిక వైద్య విధానంతో ఎటువంటి కోత, గాటు లేకుండా ఆదివారం (ఈ నెల 23న)రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ఇన్వేజివ్ విధానంలో సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దగ్గుబాటి రమేష్ ఆధ్వర్యంలో 'మైట్రా క్లిప్' ద్వారా చికిత్స విజయవంతంగా చేసి నట్లు చెప్పారు. పేషంట్ను 24గంటలు పాటు అబ్జర్వేషన్లో ఉంచి మంగళ వారం డిశ్చార్జ్ చేసినట్లు చెప్పారు. అమె రికా, యూరోపియన్ వంటి దేశాలలో గత రెండు సంవత్సరాలుగా ఈ వైద్య చికిత్స చేస్తున్నారని, భారతదేశంలో కూడా అతికొద్ది సెంటర్లలో మాత్రమే ఈ వైద్య చికిత్స అందుబాటులో ఉందని డాక్టర్ నాగశ్రీ హరిత, కార్డియాక్ ఎనస్థటిస్ట్ డాక్టర్ బికాస్ సాహులు తెలిపారు.

పసికందు కడుపు నుంచి బటన్ బ్యాటరీ తొలగింపు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆటలు ఆడుకుంటూ బటన్ బ్యాటరీ నోట్లో పెట్టుకుని మింగిన ఆరు నెలల పసికందు కడుపు నుంచి సకాలంలో బ్యాటరీని బయటకు తీసి ప్రాణాపాయ స్థితి నుంచి వైద్యులు కాపాడారు. స్థానిక గుంటూరువారితోట 7వ లైనులో ఉన్న కేర్వెల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్ బాషా మీడియాకు వివరాలు తెలియజేశారు. తెనాలి వైకుంఠపురంకు చెందిన కె.తిరుపతమ్మ, తేజల ఆరు నెలల పసికందు ధనుష్ ఇంట్లో ఆట్లాడుకుంటూ సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో బటన్ బ్యాటరీ నోట్లో పెట్టుకుని మింగేశాడు. తొలుత తెనాలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లగా వారు గుంటూరు వెళ్లాలని రిఫర్ చేశారు. సాయంత్రం 6 గంటల సమ యంలో పసికందును గుంటూరు కేర్వెల్ ఆసు పత్రికి తీసుకొచ్చారు. బటన్ బ్యాటరీ కడుపులో ఉన్నట్లు పరీక్ష చేసి నిర్ధారించామని డాక్టర్ నాగూ ర్బాషా చెప్పారు. అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానం తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉండ టంతో ఎండోస్కోపిక్ ద్వారా పొట్టలో ఇరుక్కుపోయిన బటన్ బ్యాటరీని మత్తు వైద్యులు డాక్టర్ త్రినాధ్ సహకారంతో కేవలం ఐదు నిమి షాల వ్యవధిలో బయటకు తీశామన్నారు. సకా లంలో బ్యాటరీని బయటకు తీయని పక్షంలో పిల్లవాడికి ప్రాణాపాయ స్థితి ఏర్పడేదన్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా చిన్నారులు ఆడుకునే సమయంలో నోట్లో పట్టే సైజులో ఉండే వస్తువులు అందుబాటులో లేకుండా చూడాలన్నారు. పిల్లలు ఆడుకునే సమయంలో తప్పనిసరిగా వారిని కనిపెడుతూ ఉండాలని, ప్రమాద వశాత్తు ఏదైనా వస్తువు మింగితే తక్షణమే గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులను సంప్రదించాలన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

భూమిని ఆరోగ్యంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : రైతులందరూ పంటలు పండే భూములను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సంగం డెయిరీ సీడ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, నాబార్డ్(నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్)ల సంయుక్త ఆధ్వర్యంలో 'పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ అండ్ వాల్యూ అడిషన్ ఆఫ్ ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్' అనే అంశంపై ఐదు రోజుల పాటు రైతులకు నిర్వహించనున్న ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడిని సాధించాలంటే నేలలో సేంద్రీయ కర్బన పదార్థం ఎక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే పండిన పంటలు రుచికరంగా ఉండటంతో పాటు వాటిని ఎక్కువ రోజులు నిలువ చేయవచ్చన్నారు. నాబార్డ్ డెప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ రైతుల కోసం ఇక్కడ నిర్వహిస్తున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతమైతే 'నాబ్ విజ్ఞాన్' పేరుతో ఇక్కడే ఒక ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటు చేస్తామన్నారు. ఆహార వనరులు ఎక్కువగా దుర్వినియోగం అవుతున్నాయని, ఇలాగే కొనసాగితే దేశంలో 2050 నాటికి ఆహార కొరత ఏర్పడుతుందని హెచ్చరించారు. నాబార్డ్ జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు : మలేరియా రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని వైద్యాధికారి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముప్పాళ్ల గ్రామంలో 'ప్రపంచ మలేరియా' దినోత్సవ ర్యాలీని డాక్టర్ వేముల ప్రియాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2023వ సంవత్సరంలో మలేరియాని జీరోకు తీసుకురావడానికి పటిష్టమైన, వినూత్నమైన ఆలోచనా విధానాలు అమలు చేయడానికి ఇదే తగిన సమయము అనే నినాదాన్ని ఇచ్చిందని తెలిపారు. దోమల వ్యాప్తిని నిరోధించినట్లయితే మలేరియాని అరికట్టవచ్చని అన్నారు. దోమల ఆవాసాలను గుర్తించి నీటి నిల్వలు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, వంగర బుజ్జిబాబు, పీహెచ్ఎన్ కోటేశ్వరి, సూపర్వైజర్ బీవీ సాయిబాబు, పఠాన్ఉందాద్ ఆలీఖాన్, హెల్త్ అసిస్టెంట్ సంగెపు శ్రీనివాసరావు, రాచకొండ నాగమల్లేశ్వరరావు, రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ పఠాన్ వాజీద ఖాతున్, ఏఎన్ఎంలు పులి కుసుమ, అత్తోట స్వరూప రాణి, ఆషా కార్యకర్తలు శివలీల, అరుణ, వనజ కుమారి, ఎన్.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు శంఖుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు నియోజకవర్గం ఫ్యాన్సీ కళ్యాణ మండపం నందు నాజ్ సెంటర్ నుంచి బ్రిందా హాస్పిటల్ మీదుగా బస్టాండ్ వరకు రూ.1.09 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డుకు శంఖుస్థాపన డిప్యూటీ మేయర్ షేక్.సజీల, కమిషనర్ కీర్తి చేకూరి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమాతో కలిసి నగర ప్రథమ పౌరుడు, మేయర్ కావటి శివనాగ మనోహర్నాయుడు, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫాలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మనోహర్నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని ఆరోపించారు. ముస్తఫా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి తూర్పు నియోజకవర్గంలో రోడ్లు వేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్ కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్రంలోనే గుంటూరు పట్టణాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఇందుకు తమ సహకారంతో పాటు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ యాట్ల రవి, 6వ డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత, 7వ వార్డు మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శృంగారపు శ్రీనివాసరావు, జీఎంసీ ఈఈ కోటేశ్వరరావు, డీఈఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ సునీల్కుమార్, వైసీపీ నాయకులు షేక్.షౌకత్ తదితరులు ఉన్నారు.

పన్ను రాయితీకి 5 రోజులు గడువు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2023-24) సంబంధించిన ఆస్తి పన్నును ఏక మొత్తంగా చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీకి 5 రోజులే గడువు ఉందని, పన్ను చెల్లింపుదారులకు వీలుగా సెలవు రోజుల్లోనూ క్యాష్ కౌంటర్లు పని చేస్తాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు.

CHANGE OF NAME

I, **ATIQUR RAHMAN MUJAHID** (Old Name) S/o. MOHAMMED ABDUR RAHMAN, R/o. D.No.8-22-83/12, Seetharam Nagar, Guntur - 522001, Guntur District, Andhra Pradesh, have changed my name to **MOHAMMED MUJAHID.** Hereafter my name is known as **MOHAMMED MUJAHID.**

CHANGE OF NAME

I, **KOMATINENI NAGA SRIREESHA (Old Name), W/o. KOMATINENI SRINIVASA RAO,** D.No.6-71, Kondapaturu Village, Kakumanu Mandal, Guntur District-522112, A.P., India. I have changed my name as **KOMATINENI NAGA SIREESHA (New Name).** Here after my name is known as **KOMATINENI NAGA SIREESHA (New Name).**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఏసిపిసి బ్రాంచి, 26-1-52, కన్నావారితోట, గుంటూరు-4, ఫోన్: 0863-2337730

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని "యథాతథ స్థితి"లో వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనము లోన్ ఖాతాకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

వ.నెం.	ఋణగ్రహీత పేరు	వాహనం & మోడల్	వాహనం నెం.	రిజర్వు ధర & ఇఎమ్డి
1	శ్రీ చింత చైతన్య, తండ్రి: చింత శంకరరావు	MERCEDES-BENZ SEDAN CLA200d BSIV / 2019	AP39EK0111	Rs. 23,75,000/- Rs. 2,37,500/-

ఇ-వేలం తేది మరియు సమయం: 29-04-2023, మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 29-04-2023 ఉ॥ 11:00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/- లతో గుణింపు ఆన్లైన్లో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: 1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర 7 రోజులలోపు చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) వేలం వాయిదా వేయుటకు రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) 28-04-2023 తేదీన ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 12 గం॥ల వరకు వాహనములను తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు: 70930 53666, 99498 11226. 5) ఇతర వివరములకు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ఏసిపిసి బ్రాంచ్, కన్నావారితోట, గుంటూరు, ఫోన్: 0863-2327730 నందు మరియు ఇ-వేలం కొరకు మెస్సర్స్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ, మొబైల్ నెం.9948182222 నందు సంప్రదించవచ్చును. ధరావత్తు చెల్లించు అకౌంట్ నెం.37608342919, (IFSC: SBIN0005256), అకౌంట్ పేరు: Parking A/c with INB.

తేది: 25-04-2023, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, SBI, RACPC, గుంటూరు

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్లపై నిరసన

విశాలాంధ్ర-పెదనందిపాడు : పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి పాఠశాల పర్యవేక్షణ సందర్భంగా ఉపాధ్యాయులను కించపరుస్తూ, సస్పెన్షన్‌లు చేయడానికి వ్యతిరేకిస్తూ రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు వట్టిచెరుకూరు మండల పరిధిలోని వింజనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నల్లరిబ్బన్లు ధరించి తమ విధులు నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి పాఠశాలల పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను కించపరచడం సస్పెన్షన్ చేయడంతో పాటు మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించుటకు తగిన సూచనలు చేయకుండా, కక్ష సాధింపు ధోరణితో ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం తగదని ఆయన పేర్కొన్నారు. విద్యా శాఖలో లోపాలకు బాధ్యులు ఎవరో గుర్తించకుండా ఉపాధ్యాయులను శిక్షించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కళ్యాణి జయలూక్, ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, శివయ్య, వీరయ్య, ఎలిజిబెత్ రాణి, శివకుమారి, సామ్రాజ్యం, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలో మానవ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 200 ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మానవ సేవా సమితి ప్రెసిడెంట్ గజవల్లి అమీర్జాన్ సెక్రెటరీ చామర్తి భవాని శంకర్ ఉపాధ్యక్షులు పివి సురేష్ బాబు ట్రెజరర్ షేక్ షరీఫ్ సభ్యులు డి నాగార్జున మరియు పాఠశాల హెచ్‌ఎం కే నాగలక్ష్మి ఇన్చార్జి హెచ్‌ఎం షేక్ ముంతాజ్ బేగం అప్పరాజు పట్టాభి రామారావు షేక్ సిద్ధిక్ పాఠశాల క్లాస్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పివి సురేష్ బాబు మాట్లాడుతూ మా మానవ సేవ సమితి ద్వారా విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ ఇవ్వటం ఎంతో సంతోషంగా ఉన్నదని మీరందరూ కూడా కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని క్రమశిక్షణతో కూడిన ఉన్నత విలువ కలిగిన విద్యను నేర్చుకోవాలని కోరారు భవిష్యత్తులో పాఠశాలలో మీ సౌకర్యం కోసం అవసరమైనటువంటివి మా సంస్థ తరఫున ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ సందర్భంగా సిద్ధిక్ గ పాఠశాల తరఫున విద్యార్థులు తరఫున మానవ సేవా సమితి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర - నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల వలన మలేరియా వ్యాపిస్తుందన్నారు. దోమకాటు పెను ప్రమాదాన్ని కొని తెస్తుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు దరి చేరకుండా ఉంటాయన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలన నుంచి దేశాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం మాస్టిన్ పేట, సుగాలీకాలనీ, లెలిన్ నగర్, రంగాకాలనీ, ఫణిదం సోసైటీ, రైల్వేగేట్ సెంటర్, భావనాఋషి కాలనీ, అంభేద్కర్ కాలనీ, నిర్మలా నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, గ్రూప్ మీటింగ్స్‌తో "ప్రచారభేరి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యుడు నరిశేటి వేణుగోపాల్, సిపిఎం సత్తెనపల్లి పట్టణకార్యదర్శి ధరణికోట విమల, సిపిఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, వంకాయలపాటి రాణి, అనుమల వీరబ్రహ్మం, సిపిఐ సత్తెనపల్లి పట్టణ కార్యవర్గ సభ్యుడు జంపని శ్రీహరి, నాగేశ్వరరావు, సిపిఎం నేతలు గంజిమాల రవి, దామర్ల వెంకటేశ్వర్లు, గద్దం హనుమంతరావు, అనంతవెంకటనారాయణ, హరిపోతురాజు, జె.రాజకుమార్, మామిడి జగన్నాథరావు, తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు ఉర్దూ డీఐను నియమించండి

విశాలాంధ్ర-గుంటూరు : సీనియారిటీ ప్రాతిపదికన పల్నాడు జిల్లాకు చెందిన వారిని ఉర్దూ డీఐగా నియమించాలని ఎస్టీయూ నాయకులు కోరారు. ఈ మేరకు ఆర్‌జేడీ వీఎస్ సుబ్బారావును కలిసి పలు ప్రాతినిధ్యాలు చేయడం జరిగింది. ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ పల్నాడు డీఐ ఆధ్వర్యంలో మాత్రమే జిల్లాలోని స్కూల్స్ విజిట్, ఇన్‌స్పెక్షన్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల దుగ్గిరాల మండలం పర్యటన సందర్భంగా అక్కడ కొన్ని పాఠశాలల్లో ఉన్న కొన్ని చిన్న చిన్న లోపాలను గుర్తించి అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్స్‌లో కోత విధించడం జరిగిందని, దానిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్‌జేడీని కలిసిన వారిలో ఎస్టీయూ పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వాసిమళ్ల ప్రసాద్, ఎస్టీయూ గుంటూరు జిల్లా నాయకులు కమతం శ్రీనివాసరావు, కార్యాలయ సెక్రటరీ శ్యామ్ తదితరులు ఉన్నారు.

కార్యకర్త కుమార్తె వివాహానికి 'ఏఆర్ పెళ్ళి కానుక'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కార్యకర్తలే నా కుటుంబం..వారికి అన్నివేళలా అండగా ఉంటానని శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని సంపత్ నగర్‌లో నివశిస్తున్న యద్దనపల్లి బాలరాజు కుమార్తె వివాహం మే నెల 7వ తేదీన జరుగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం అప్పిరెడ్డి స్వయంగా బాలరాజు ఇంటికి వెళ్ళి ఆయన కుమార్తెను ఆశీర్వదించారు. అనంతరం లక్ష రూపాయలు, నూతన వస్త్రాలను ఆమెకు పెళ్ళి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు కూడా ఎత్తిన జెండా దించకుండా నేను వేసిన ప్రతి అడుగులో యద్దనపల్లి బాలరాజు అడుగు వేస్తూ వచ్చారని, జగన్ ముఖ్యమంత్రి కావడానికి తన వంతు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, స్థానిక కార్పొరేటర్ యోగేశ్వరరావు, స్థానిక నేతలు కంతేటి శ్యామ్, యద్దనపల్లి పుష్పరాజు, టెంట్ హౌస్ బాబు, సోమి కమల్, మల్లవరపు బుజ్జి, రామిశెట్టి రవి, ఖాజా మొహిద్దీన్, తన్నీరు మునుస్వామి, బట్టు జాన్సన్ బాబు, ముత్తురాజు, మల్లె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాదారుల నుంచి విముక్తి చేసి పేదలకు పంచాం: సీపీఐ

విశాలాంధ్ర-వినుకొండ: భూకబ్జాదారుల చేతుల్లో ఉన్న భూమిని మాత్రమే ముస్లిం మైనారిటీ పేద ప్రజలకు పంచామని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ సీపీఐ నాయకులు సంద్రపాటి సైదా అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రెస్ మీట్ అనంతరం మంగళవారం శివయ్య భవన్లో జరిగిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా జామియా మసీదు పూజారులుగా వ్యవహరించిన ముజావర్లు సుమారు 1975వ సంవత్సరం నుండి మసీదు భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మగా ఆ భూమి వ్యాపారపరంగా మారి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఆదాయ వనరుగా మారి చేతులు మారుతూ అనేక రిజిస్ట్రర్లు అవుతున్న సందర్భంగా 2006లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ సిపిఎం భూ పోరాటాల నేపథ్యంలో రాష్ట్రంలోని బంజరు భూములను పేద ప్రజలకు పంచాలని జరుగుతున్న పోరాటం నేపథ్యంలో వినుకొండ పట్టణంలోని కొందరు ముస్లిం పెద్దలు కమ్యూనిస్టు పార్టీ నాయకులను కలిసి పెద్ద మసీదుకు చెందిన భూమి అన్యాక్రాంతమైనదని ఆ భూమిని భూకబ్జాదారుల నుండి విడిపించి పట్టణంలోని పేద మైనారిటీ ముస్లింలకు పేదలకు పంచితే బాగుంటుందని వివరించగా ఆనాడు వైస్ చైర్మన్ గా ఉన్న సంద్రపాటి సైదా సిపిఐ జిల్లా నాయకులను సంప్రదించి పట్టణంలోని ముస్లిం మత పెద్దలను కలిసి మాట్లాడి పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకొని పట్టణంలో ఇళ్ల స్థలాలు పంపిణీ జరుగుతుందని విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఆ భూమిలో ముందుగా పేద ముస్లిం లకు ఇళ్ల స్థలాలకు భూమిని పంపిణీ చేసి అనంతరం మిగిలిన భూమిని పేద వర్గాల ప్రజలకు పంపిణీ చేశామని వారు అన్నారు. స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముస్లింల భూమిని సిపిఐ నాయకులు కాజేస్తున్నారని మొరటు భాషలో సిపిఐపైన బురద చల్లే విధంగా పార్టీ ని అవమానపరిచే విధంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదని, ప్రశాంతంగా ఉన్న వినుకొండలో మతవైషమ్యాలు తలెత్తే పరిస్థితులు మొదలవుతాయని ఆ విధమైన ఆరోపణలు విరమించుకోవాలని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. నియోజకవర్గంలో శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత గెలవక ముందు కూడా కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆ భూమి యొక్క పూర్వాపరాలను బ్రహ్మనాయుడుకు తెలియజేశామని, అయినా పదేపదే అదే ఆరోపణలు చేయడం సభ్యత అనిపించుకోదని తెలియజేస్తున్నామని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ వినుకొండ పట్టణంలో సుమారుగా 26 సంవత్సరాలు పాటు గ్రామ సర్పంచిగా పఠాన్ ఖాసిం ఖాన్ దగ్గర నుండి సంద్రపాటి సైదా వరకు సర్పంచులుగా కొనసాగారని, పట్టణంలోని ముస్లిం మైనారిటీ సోదరులతో సమానంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోయే విధానంలో మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. పట్టణానికి మౌలిక వసతుల కల్పనలో మంచినీరు రోడ్లు డ్రైనేజీ ఏర్పాట్లలో అనేక కష్టనష్టాలకు ఓర్చి ప్రజలకు సేవ చేశారన్నారు. ఈ మసీదు మాన్యం భూమి కాకుండా, అనేక కాలనీలు ఏర్పాటుకు ఉదాహరణకు ఇందిరానగర్, శ్రీనివాస నగర్, అంబేద్కర్ నగర్, ముట్లకుంట కాలనీ, శృంగారవనం కాలనీ, సీతయ్య నగర్, ఓబయ్య కాలనీ, హనుమాన్ నగర్ తదితర కాలనీలు ఏర్పాటుకు అచట పేద ప్రజలు బడుగు బలహీన వర్గాలు ఇళ్ళు నిర్మించుకొని నివాసం ఉండుటకు మరియు నియోజకవర్గంలో గణేష్ పాలెం కొప్పుకొండ బొల్లాపల్లి మండలాల్లో 2000 ఎకరాల భూములను పేద రైతాంగానికి పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల బడుగు జీవుల విముక్తి కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని ఆ పోరాటాలలో అనేకమంది వీరుల అమరులైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అన్నారు అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం జరిగే పోరాటాలలో ప్రాణాలు సైతం విడిచిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని ఆ ఆశయ సాధనలో మేము ముందుకు కదులుతాం అని వారన్నారు. నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేక సందర్భాల్లో ఎంతో సామరస్యంగా సమస్యలపై ఎమ్మెల్యేని కలవడం జరిగిందని దురదృష్టవశాత్తు ఈ విధంగా మాట్లాడడం బాధాకరమని అన్నారు. కమ్యూనిస్టులను తొందరపడి మాట్లాడితే పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోవని నియోజకవర్గ పెద్దగా ఆలోచించి మాట్లాడితే బాగుంటుందని, సోమవారం జరిగిన ప్రెస్ మీట్ పై పార్టీ శ్రేణులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్, బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నబోయిన వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, షేక్ షరీఫ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి వైల్డ్ లైఫ్ అనుమతులు మంజూరు

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాటి ప్రాంత వాసుల ఏడు దశాబ్దాల కల, అతిపెద్ద నీటి ప్రాజెక్టు వరికెపూడిశెల లిఫ్టె ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన వైల్డ్ లైఫ్(వన్య ప్రాణుల) అనుమతులకు క్లియరెన్స్‌లను కేంద్రం ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి.. క్లియరెన్స్‌లు పొందటానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంపిన నివేదికలను కేంద్రం పరిశీలించి.. నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ క్లియరెన్స్ నుంచి అనుమతులను మంగళవారం జారీ చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ముఖ్య భాగాలైన పంప్ హౌస్, ప్రెజర్‌మెయిన్, బ్రేక్ ప్రెజర్ ట్యాంక్, ఇతర నిర్మాణాలు చేపట్టడానికి భూమి అటవీ ప్రాంతంలో ఉంది, ఇది రాజీవ్ గాంధీ వన్యప్రాణుల అభయారణ్యం, నాగార్జున శ్రీశైలం పులుల అభయారణ్యంలో ప్రధాన ప్రాంతం. మొత్తం 19.13 హెక్టార్ల అటవీ భూమిని ప్రాజెక్టు కోసం తీసుకోవాల్సి ఉంది.. దీనికి పరిహారంగా రెవెన్యూ భూమిని ఇవ్వాల్సి ఉంది. నిర్మాణానికి అటవీ భూమి తరలింపునకు వైల్డ్ లైఫ్ అనుమతులు కావాల్సి ఉండగా నేడు కేంద్రం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎంతో కృషి చేశారు. అటవీ అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అనేక మార్లు విన్నవించారు. పల్నాడు ప్రాంతంలో ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి.. నేడు అనుమతులు రావటానికి కీలక పాత్ర పోషించారు. మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి కూడా ఎంతో కృషి చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల్లోని వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి మండలాల్లో మొత్తం 50-70 వేల ఎకరాలకు సాగునీరు, 4.5 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెల్దుర్తి మండలంలోని గంగలకుంట సమీపంలో నల్లమడ అటవీ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగాల్సి ఉంది.

అవ్వారి భావనారాయణ సేవలు చిరస్మరణీయం: కేవీవీ

విశాలాంధ్ర-నరసరావుపేట : పీడబ్ల్యూడీ వర్క్‌షాప్స్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) వ్యవస్థాపకులు కామ్రేడ్ అవ్వారి భావన్నారాయణ ఎన్ఎస్‌పీ ఉద్యోగులకు, కార్మికులకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని అవ్వారి భవన్నారాయణ ఏఐటీయూసీ కార్యాలయంలో కామ్రేడ్ భావన్నారాయణ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను పీడబ్ల్యూడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య ఆవిష్కరించారు. కామ్రేడ్ భావన్నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ కామ్రేడ్ భవన్నారాయణ పీడబ్ల్యూడీ వర్క్ షాప్స్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ స్థాపించి ఉద్యోగుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేశారని అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని భావనారాయణ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. సాగర్ కుడికాలువ పరిధిలో ఖాళీగా ఉన్న 12 వందల లస్కర్ పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా ఏఐటీయూసీ కన్వీనర్ కాసా రాంబాబు మాట్లాడుతూ 1964లో స్థాపించిన పీడబ్ల్యూడీ వర్క్ షాప్స్ యూనియన్ 54 ఏళ్లు పూర్తి చేసుకుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు సాగర్ కుడి కాలువ ఆయకట్టు పరిధిలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్న లస్కర్లకు కనీసం సొంత గృహ సౌకర్యాన్ని కల్పించలేదన్నారు. ఎన్ఎస్పి కాలనీలోని స్థలాలను లస్కర్లకు కేటాయించి, గృహ నిర్మాణాలను చేపట్టాలని ఈ సందర్భంగా రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య మాట్లాడుతూ సాగర్ కుడికాలు పరిధిలో ఖాళీగా ఉన్న శాశ్విత ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. యూనియన్ నాయకులు కామ్రేడ్ ఆవ్వారి బావనారాయణ వర్ధంతితో పాటు కామ్రేడ్ దుర్గాప్రసాద్, తోట పిచ్చయ్యల మూడవ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐవైఎఫ్ కార్యదర్శి గుండాల హర్ష, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, రైస్ మిల్లర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు రాము, వెంకటేశ్వర్లు, దానయ్య, కాళిదాసు, శ్రీనివాసరావు, వెంకట్రావు, బి.వెంకటేశ్వర్లు, సుబ్బారావు, ఖాసిం, పీరా, జానీ, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం, రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల గ్రామాలలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ కార్యక్రమాలు జరిగాయి. వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రము ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న డిడిఓ డా.ఎస్.రేవతిభాయి, వైద్యాధికారి డా. మురళీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓలు సురేష్, శ్రీనివాసరావు, పిహెచ్ ఎన్ సుజాతకుమారి, హెల్త్ సూపర్ వైజర్ అబ్దుల్ రహమాన్, ఎఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరు ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని తాళ్లూరు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెలిగొండ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు దిలీప్ విజయ్ కుమార్, షేక్ అహ్మద్, శేషమ్మ, ధనలక్ష్మి, అప్పారావు, గ్రేస్ అమ్మ, కళ్యాణి, ఏఎన్‌ఎం పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని ఈమని గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఇన్నా రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరూ పాల్గొన్నారు. డాక్టర్ ఇన్నారావు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో ఎక్కడ కూడా నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కారంపూడి: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు దోమల వల్ల కలిగే మలేరియా వ్యాధి నివారణ పట్ల అవగాహన కోసం వైద్య సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి దుర్గారావు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యులు రమ్య, హెచ్‌వికెవి మణి, సిహెచ్‌వో రామాంజనేయులు, సూపర్వైజర్ మస్తాన్ వలి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రెంటచింతలలో వైద్య సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పీహెచ్సీ వైద్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ దోమలు పెరుగుతున్న కారణంగా మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, మెదడు వాపు వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. దోమ తెరలు వాడాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నాగేశ్వరరావు, అంకమ్మరావు, నాగూర్ బాషా, శివ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలను వక్రీకరించడం సిగ్గుచేటు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎస్సీలు ఎక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 100 శాతం దగ్గరవుతారో అని చంద్రబాబు తన అనుచరులతోటి అనుకూల పత్రికలతోటి వాస్తవాలను వక్రీకరించి విష ప్రచారం విషపు రాతలు రాయించడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం తాడేపల్లి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పులి సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసీపీకి మాల మాదిగలు రెండు కళ్ళని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేశారని, 27 ఎస్సీ పథకాలు రద్దు చేశారని టీడీపీ అసత్య ప్రచారాలు చేస్తున్నారని గతంలో కంటే మెరుగైన సంక్షేమం ఎస్సీలకు వైసీపీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ విషయం నిరూపించడానికి ఎలాంటి చర్చకైనా సిద్ధమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు చెరుకూరి కిరణ్, లీగల్ నాయకులు బొగ్గు గవాస్కర్, యువజన నాయకులు మార్క్ తదితరులు పాల్గొన్నారు.

వరికపూడి సెల ప్రాజెక్టుకు అనుమతులు పూర్తి

విశాలాంధ్ర-మాచర్ల: ఎన్నో ఏళ్లుగా పల్నాడు ప్రాంత వాసులకు కలగా మిగిలిన వరిక పూడిసెల ప్రాజెక్టుకు అన్ని అనుమతులు లభించినట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సోదరుడు వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. వైసీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో పల్నాడు ప్రాంతంలోని వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు, కారంపూడి మండలాలకు తాగు, సాగు నీరు అందుతుందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పడని, త్వరలో నిర్మాణం చేపట్టబోతున్న ఈ పొడిసెల ప్రాజెక్టు నిర్మాణమే నిదర్శనం అన్నారు. గత సీఎం చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా వరకపూడిసెల నిర్మాణం సాధ్యం కాదని, దానికి రావలసిన ఫారెస్ట్ క్లియరెన్స్ ఎంతో ప్రయాసలతో కూడుకున్నదని, నిర్మాణం చేపట్టటం వల్ల కాదంటూ చేతులెత్తేయటం దుర్మార్గమని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు వరికపూడిసెలకు రూ. 300 కోట్ల రూపాయలు కేటాయించి, టెండర్లు పిలవడం పల్నాడు ప్రాంత రైతులను నిలువునా మోసం చేయటమేనన్నారు. చంద్రబాబుకు సాధ్యపడనిది జగన్ సాధించి తీరారన్నారు. 2019 ఎన్నికలలో తాను వరికపూడి సెల పూర్తి చేస్తానని, చేయకపోతే 24 ఎన్నికలలో పోటీ చేయనంటూ నియోజకవర్గ ప్రజలకు మాట ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం వరికపూడి సెలకు అన్ని అనుమతులు తెప్పించామని, మళ్లీ ప్రజల ముందుకు వస్తానని రామకృష్ణారెడ్డి ఉన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 7 దశాబ్దాల నుండి ఎదురుచూస్తున్న పలనాడు ప్రాంత వాసుల కల నెరవేరి, సుమారు 1 లక్ష 46 వేల ఎకరాలకు భూమికి నీరు పుష్కలంగా అంతుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసి నిధులు, ఫారెస్ట్ ల్యాండ్ క్లియరెన్స్ ను సాధించిన సీఎం జగన్మోహన్ రెడ్డి, ఎంపీ లావు కృష్ణదేవరాయలకు పల్నాడు ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస శర్మ, తాడి వెంకటేశ్వర్ రెడ్డి, బూడిద శ్రీనివాసరావు, పోలా శ్రీనివాసరావు, పోలూరి నరసింహారావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, సాయి మార్కొండా రెడ్డిఎర్రబోతుల శ్రీనివాసరావు, గట్ల కోటిరెడ్డి, మేకపోతు రామాంజిరెడ్డి, ఉప్పలపాటి జానీ, షేక్ మధార్ సాహెబ్, సైదా రెడ్డి, ఎంపీపీలు, రాచూరి వలి, జాకీర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-కారెంపూడి: రెవిన్యూ శాఖా ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో, గ్రామ కచేరిలో మంగళవారం చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాలను ఎంపిపి మేకల శారద శ్రీనివాసరెడ్డి, జెడ్పిటిసి షేక్ షఫీ, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు అక్బర్, తహశీల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ నాయకులు కొమ్ము చంద్రశేఖర్, చింతల శ్రీనివాసరావు, విఆర్ఓ కృష్ణప్రసాద్, ఉపసర్పంచ్ సురే అంకారావు, పంచాయతీ కార్యదర్శి కాసిన్యనాయక్, జడ్పీ హైస్కూల్ విద్య కమిటీ చైర్మన్ ఆతుకూరి గోపి పలుగ్రామల విఆర్ఓలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాతా సంరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వెల్దూర్తి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు మాత శిశు సంరక్షణ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐసిడిఎస్ పిడి అరుణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, పిల్లలకు ఇవ్వవలసిన పౌష్టికాహారాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు అందించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలలో వచ్చే రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. ఎంపీడీవో ప్రసాదరావు, ఈవోపీఆర్‌డి నెహ్రూ, సూపర్వైజర్లు దుర్గ, జ్యోతి, మహాలక్ష్మి, లీలావతి అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను సాధిస్తాం

విశాలాంధ్ర-కారంపూడి: కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై ఉద్యమ పోరాటాలు చేసి హక్కులను సాధిస్తామని మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్ఎస్పీ, పిడబ్లుడి వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకుడు కామ్రేడ్ అవ్వారి భావన్నారాయణ 29వ వర్ధంతి ఆయన కుమార్తె పాగాల శశిదేవిసోమయ్య నివాసం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కార్మికుల హక్కుల కోసం భావన్నారాయణ ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ కుడి,ఎడమ కాలువ పరిధిలో పని చేస్తున్న వర్కర్స్, లస్కర్స్ కార్మికుల జీతాల పెంపుదల, వారు నివాసం ఉండేందుకు ఇంటి నిర్మాణాల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. అంతటి ఉద్యమ సాధకుడి వర్ధంతిసభ జరుపుకోవడం అభినందనీయమన్నారు. మండల పార్టీ కార్యదర్శి షేక్‌సైదా మాట్లాడుతు భావన్నారాయణ ఎన్నో త్యాగాలు చేసి కార్మిక హక్కుల సాధనకు కృషి చేశారన్నారు. ప్రభుత్వాలు కాలరాస్తున్న కార్మిక చట్టాలను పోరాటాల ద్వారా తిరిగి సాధిస్తామన్నారు. మాచర్ల పట్టణ కార్యదర్శి బాబురావు మాట్లాడుతు కార్మిక హక్కుల కోసం ఆయన చేసిన ఉద్యమాలు నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. ఆయన అనుసరించిన బాటలోనే హక్కుల సాధనకు అనుసరిస్తామన్నారు. భావన్నారాయణ కుమారై శశిదేవి సోమయ్య మాట్లాడుతు మా నాన్న ఆశయాలను సాధించేందుకు పార్టీతో కలిసి పనిచేస్తానని, ఆయన చూపిన బాటలో నడిచి కార్మిక హక్కుల సాధనలో భాగస్వామినవ్వుతానని ఆమె తెలిపారు. తొలుత భావన్నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లను అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, దుర్గి మండల కార్యదర్శి కాల శివయ్య, రెంటచింతల మండల కార్యదర్శి కేతావతు రంగనాయకులు, పెదకొదమగుండ్ల శాఖా కార్యదర్శి మేకపోతు చినకోటిరెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు ఏకె నాగమణి, జక్కుల వెంకటరమణ, గాలం శ్రీను, ఎఐటియుసి నాయకుడు నూర్‌హర్షద్ బాబా, నూనె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎస్టీలకు నివేశన స్థలాలు ఇవ్వండి

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని జగ్గాపురం ఎస్టీ కాలనీవాసులకు నివేశన స్థలాలు లేక 45 కుటుంబాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి నివేశన స్థలాలు ఇవ్వాలని ఏపీ గిరిజన సంక్షేమ సంఘ ఐక్య వేదిక అధ్యక్షులు బి.శ్రీను నాయక్ ఆధ్వర్యంలో తాహశీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావుకు అర్జీ ఇచ్చారు. జగ్గాపురం ఎస్టీ కాలనీ సమీపంలో సర్వే నెంబర్ 312/బి1లో 1.5 ఎకరాల స్థలం ఉన్నదని, ఆ స్థలాన్ని కేటాయించాలని కోరారు. మండలంలోని 150 ఎకరాల మిగులు భూముల్లో వ్యవసాయం చేసుకునేందుకు ఎస్టీలకు తలా 2 ఎకరాలు కేటాయించాలన్నారు. తగు న్యాయం చేస్తామని తాహశీల్దార్ హామీ ఇచ్చారు. శిథిలావస్థకు చేరిన ఎస్టీ కమ్యూనిటీ భవనానికి ఎస్టీ కార్పొరేషన్ నుంచి నిధులు మంజురూ చేయించాలని మండల పరిషత్ అధికారి వై.హనుమా రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. అయితే ఎంపీడీఓ మాట్లాడుతూ భవన శిథిలావస్థ గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ధ్రువీకరింప చేయించుకొని సంబంధిత పత్రాలు తమకు అందజేస్తే ఎస్టీ కార్పొరేషన్ వారితో మాట్లాడి నిధులు మంజూరు అయేలా చేస్తామని ప్రత్యేకమైన సలహా ఇచ్చారు. సాధారణంగా అర్జీని సంబంధిత శాఖకు పంపి భవన పరిస్థితిపై నివేదిక కోరటం సహజం. అర్జీదారులనే నివేదిక తెప్పించి ఇవ్వాలని కోరటం గమనార్హం. కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక యడ్లపాడు మండల గౌరవ అధ్యక్షులు మొగిలి తిరుపతిరావు, కార్యదర్శి మొగలి ఏడుకొండలు, పట్టణ గౌరవ అధ్యక్షులు బి.చిన్న నాయక్, అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, ఎస్టీ కాలనీవాసులు వి.పోలయ్య, కె.శ్రీనివాసరావు, కె.రామకోటయ్య, ఎం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు రాక

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమ పర్యటనలో భాగంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం సత్తెనపల్లి రానున్నారు. ఈ సందర్భంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా సత్తెనపల్లి పట్టణ, గ్రామీణ ప్రాంతాలు పసుపురంగు సంతరించుకొన్నాయి. పార్టీకి నియోజకవర్గ ఇంచార్జి లేకపోయినప్పటికీ అసెంబ్లీ సీటు ఆసిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు, స్థానిక యువ నాయకుడు అబ్బూరి నాగమల్లి, నవ్యంధ్ర తొలి స్పీకర్ కోడెల శివప్రసాదరావు వారసునిగా అయన కుమారుడు కోడెల శివరాం, మరోప్రక్క ఈటీవల పార్టీ తీర్థం పుచ్చుకొన్న రాజకీయ దురందురులు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఎవరికివారే తమదైన శైలిలో చంద్రబాబుకి స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. రామకృష్ణాపురం అడ్డరోడ్డునుండి చెక్ పోస్ట్ వరకు మాచర్ల గుంటూరు రహదారిమొత్తం పార్టీ జెండాలు, నాయకుల ఫ్లెక్సీలతో నిండిపోయింది. అదేవిధంగా సాయంత్రం శరభయ్య హైస్కూల్ క్రీడా మైదానంలో జరిగే బహిరంగ సభకు ఎవరికి వారు తమ బలాన్ని బలగాన్ని ప్రదర్శించేందు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. గత రెండు వందల రోజులుగా వైవి, మల్లి, శివరాం లు తమలో ఎవరికోకరికి అవకాశం తప్పక వస్తుందనే నమ్మకంతో అన్న కాంటీన్, పార్టీ ఇచ్చే కార్యక్రమాలను ఏంతో వ్యప్రయాసలకోర్చి నిర్వహిస్తున్నారు. నేడు సత్తెనపల్లి రానున్న అధినేత మనసులో ఎవరున్నారో ప్రకటిస్తే గత ఎన్నికల నుండి ఇంచార్జి లేక కేడర్‌ని దిశానిర్దేశం చేసే నాయకుడు లేక సతమతమయుతున్న కార్యకర్తలకు ఊరట కలుగుతుందని ఆశిద్దాం.

ఏపీవోగా పద్మజ నియామకం

విశాలాంధ్ర-శావల్యాపురం: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం శావల్యాపురం మండల ఏపీవోగా పద్మజని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె అమరావతి మండలంలో విధులు నిర్వహిస్తూ సాదారణ బదిలీపై శావల్యాపురానికి రానున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న ఎంవీవీ రాజు పిడుగురాళ్ళకు బదిలీపై వెళ్ళారు.

మేడే కరపత్రం ఆవిష్కరణ



విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి నులకపేట ఆటో యూనియన్ కార్యాలయంలో మేడే కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.కొండారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటినుంచి అదానీ, అంబానీలకు ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారని మండిపడ్డారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని కారుచౌకగా కట్టపెట్టేందుకు చూస్తున్నారని అన్నారు. ఎంతోమంది రక్త తర్పణంతో సాధించుకున్న పనిదినాలను హక్కులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని అన్నారు. మేడే రోజున ఆటో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు షేక్ శ్రీను, జాన్ సైదా, కాసెం బాబు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

SAI TIRUMALA NVR ENGINEERING COLLEGE

(Approved by AICTE New Delhi & Affiliated to JNTUK, Kakinada)
Opp: Sai Baba Temple,Jonnalagadda village, Narasaraopet, Guntur
Phno:9490759656/58, Email:recfacultysten2020@gmail.com

FACULTY RECRUITMENT

Applications are invited for the posts of Principal/Professors/Associate Professors/Assistant Professors in the departments of Maths, Physics, Chemistry, English, CIVIL, EEE, Mechanical, ECE, CSE,CSE(AI),CSE(DS) and MCA. Qualification and pay as per AICTE norms. Higher pay will be offered for deserving candidates. Interested candidates may send their resume along with passport size photo and Xerox copies of qualified certificates by post or e-mail on or before 20-05-2023. E-Mail ID: recfacultysten2020@gmail.com.

Secretary & Correspondent

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

మలేరియా జ్వరాన్ని అశ్రద్ధ చేయెద్దు

విశాలాంధ్ర - బాపట్ల : మలేరియా జ్వరాన్ని అశ్రద్ధ చేయెద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన ర్యాలీని డాక్టర్ విజయమ్మ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు వైద్యాధికారులు, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు, సుశీల నర్సింగ్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మలేరియా నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నినాదాలు చేస్తూ అవగాహన కల్గించారు. పాతబస్టాండ్ సెంటర్ వద్ద మానవహారంగా జ్వరం వస్తే రక్తపరీక్ష తప్పక చేయించాలని ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని తెలి పారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చేద్దామని వేపాకు పొగ దోమ లకు సెగ, దోమతెరలు వాడండి దోమ కాటు నుండి రక్షించుకోండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని ప్రజలకు వివరించారు. వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి రాజకుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ఇస్మాయిల్, సూపర్వైజర్లు రాంబాబు,శరత్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - బల్లికురవ : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే దోమలను నివారించుకుని మలేరియాను అరికట్టవచ్చని మండల వైద్య అధికారులు డాక్టర్ రమీజా అహ్మద్, డాక్టర్ భారతి అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి మలేరియా నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్ర తతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు పుట్ట కుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే మలేరియాను 100 శాతం నివారించ వచ్చునారు. సబ్ యూనిట్ ఆఫీసర్ శేషగిరిరావు, సూపర్వైజర్లు శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు, ప్రేమలీల, కోటేశ్వరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - బల్లికురవ : లింకు రోడ్ల నిర్మాణంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని లింకు రోడ్ల ద్వారా రైతులు తమ పండించిన పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా గమ్యానికి చేర్చుకునేందుకు వీలుగా ఉంటుందని జిల్లా రైతు అధ్యక్షులు, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య అన్నారు.మంగళవారం ముక్తేశ్వరం పంచాయతీ పరిధిలోని బుసవారిపాలెం గ్రామం నుండి మక్కిన వారిపాలెం గ్రామం వరకు 1.5 కిలోమీటర్ల నూతనంగా ఏర్పాటు చేయనున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణమునకు పేరయ్య భూమి పూజ చేశారు.ఎంజి ఎన్ఆర్ఎస్ నిధులు ద్వారా 8 లక్షల రూపాయలతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మసిముక్కల లక్ష్మి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి భాజీబి, మాజీ సర్పంచి శంకర్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - వేటపాలెం : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వేటపాలెం మండల ప్రత్యేక అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం ,పాపాయి పాలెం గ్రామ పంచాయితీలలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాధిని అరికట్టుటకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఇంటి పరిసరాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలి గ్రామస్తులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. పూర్ణ కుమారి, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనలో వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : ఉమ్మడి గుంటూరు జిల్లా పెదకూరపాడు నియోజక వర్గంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో బాపట్ల టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు,పలువురు పార్టీ ముఖ్యనేతలో వేగేశన ముచ్చటించారు.

అభాగ్యులకు ఆపన్నహస్తం అఖండ పౌండేషన్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నియోజకవర్గ పరిధిలో నిరుపేదలు, పేద విద్యార్థులు, ఆర్థిక స్తోమత లేనటువంటి రోగులకు అఖండ పౌండేషన్ అపన్న హస్తం అందిస్తూ ఆదుకుంటుందని అఖండ ఫౌండేషన్ సభ్యులు కల్లెం హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో మేకతోటి ప్రభాకర్ అనే వృద్ధునికి రెండు కళ్ళు లేక ఆరోగ్యం స్థితి సరిగా లేక మంచం మీదనే కాలం వెలదీస్తున్నందున అఖండ ఫౌండేషన్ ప్రభాకర్‌ను గుర్తించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ అఖండ ఫౌండేషన్ ఎల్లప్పుడూ నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చేజర్ల సతీష్, ఆడిటర్ సురేష్ పాల్గొన్నారు.

నాటుసారా తాగి ప్రాణాలు కోల్పోవద్దు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు జిల్లాలో నాటు సారాపై సిబ్బంది ఉక్కుపాదం మోపుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున మండలం వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టువర్టుపురం, చిన్న బేతపూడి గ్రామాలలో ప్రభుత్వ పోరంబోకులో భూమిలో పాతిపెట్టిన బెల్లంఊట, నాట్ సార స్తావరాలపై ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ మహేష్ నేతృత్వంలో బాపట్ల డిఎస్పి, సీఐ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ, 50 మంది పోలీస్ సిబ్బంది కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్‌సెర్చ్‌లో వెయ్యి లీటర్ల బెల్లం ఊటను, 15 లీటర్ల నాటు సారాను, మూడు కేజీల పాస్పరేటును, 23 కేజీల కరక్కాయలను స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేష్ మాట్లాడుతూ జిల్లాలో నాటు సారాకు స్వస్తి పలకడమే పోలీసుల లక్ష్యమని పేర్కొన్నారు. నాటుసారా విక్రయించేవారు పదేపదే కేసులకు తిరుగుతున్నవారిపై పీడీ యాక్ట్‌ను అమలుపరుస్తామని హెచ్చరించారు. నాటుసారా సేవించవద్దు ప్రాణహానిని కొని తెచ్చుకోవద్దని ప్రచారాన్ని కొనసాగిస్తూ నాటు సారా రహిత జిల్లాగా బాపట్ల జిల్లాను చూడాలని ప్రజలను కోరారు.

ప్రజా వ్యతిరేకి మోదీని గద్దె దింపాలి: సింగరకొండ

విశాలాంధ్ర - వేటపాలెం : ప్రజా వ్యతికి ప్రధాని మోదీని గద్దె దింపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. వేటపాలెంలోని సీనియర్ కామ్రేడ్ స్వర్గీయ గౌరినాధం స్థూపం నుంచి రావూరి రోడ్డు మీదగా చిన్నబజారు సెంటర్ ఎస్‌బీఐ మీదుగా గడియార స్తంభం వరకు సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో ప్రచార భేరి, ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ ప్రభుత్వం అనేక తప్పుడు వాగ్దానాలు ఇచ్చిందన్నారు. నల్లధనాన్ని 100 రోజులలో వెలికి తీసి దేశంలోని ప్రతి ఒక్కరికి 15 లక్షలు ఇస్తామని కల్లి బొల్లి మాటలు చెప్పిందన్నారు. రైతులకు వ్యాపారస్తులకు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పారని అధికారంలోకి వచ్చాక అన్నింటినీ పక్కనపెట్టి కులాలు, మతాల మధ్య గొడవలు పెడ్తుందన్నారు. మోదీ ప్రజావ్యతిరేక విధానా లతో దేశాభివృద్ధి వెనకకు వెళ్లటానికి కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో ఉన్న అమలాపురంలో గ్యాస్ నిక్షేపాలు ఉన్నా కానీ వాటిని వెలికి తీసే కార్యక్రమం చేపట్టకుండా ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకొని పరిస్థితి ఏర్పరచిందని బొగ్గు గనులను కార్పొరేట్ వారికి దారాదత్తంగా అమ్మే పరిస్థితి నెలకొందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసే పనిలో నిమగ్నమయ్యారని, కరోనా సమయంలో నాలుగు రాష్ట్రాలకు ఆక్సిజన్ సరఫరా చేసిన ఘనత మన విశాఖ ఉక్కుకు ఉందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేయెద్దని ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నా కానీ మన రాష్ట్రంలో అన్ని పార్టీలు విశాఖ ఉక్కును అమ్ముకోండని పార్లమెంటులో చేతులెత్తేశారని ఇక్కడున్న ప్రధాన పార్టీ ప్రతిపక్ష పార్టీల మన రాష్ట్రానికి వచ్చి మేం కూడా పోరాటాలు చేస్తున్నామని అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి టిడిపి జనసేన పార్టీలు బిజెపికి సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారని మన రాష్ట్రానికి రావలసిన నిధులు ఏమీ ఇవ్వటం లేదని దానికోసం ఎవరు అడిగే సాహసం చేయలేకపో యారన్నారు. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. భారత్ బాగుపడాలంటే భారత్ బచావో నరేంద్ర మోడీ హటావో అని సిపిఐ సిపిఎంలు ప్రచారం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. బిజెపి గద్దె దింపటానికి మనమందరం కలిసి పోరాడవలసిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, సీపీఐఎంఎల్ జిల్లా నాయకులు సుబ్బారావు, బాబురావు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు షరీఫ్, వేటపాలెం సీపీఐ మండల కార్యదర్శి దొంతి వెంకటేశ్వరరెడ్డి,సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు మేడా వెంకట్రావు,నియోకవర్గ సహాయకార్యదర్శి షేక్ సుభానీ, సీపీఐ చీరాల మండల కార్యదర్శి కోలా వీరాంజనేయులు, పొదిలి శ్రీమన్నారాయణ, హేతువాద సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపోలు నాగమనోహర్, కోట సుబ్బారావు, మైలా సాంబశివరావు, దుర్గాప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : టిడ్కో గృహాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టరు పి.రంజిత్ బాషా ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్లో మాట్లాడుతూ పేదల కోసం నిర్మించ తలపెట్టిన టిడ్కో గృహాలను విధించిన గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా పరిధిలోని అద్దంకి పట్టణంలో 960 గృహాలు నిర్మిస్తుండగా, రేపల్లె పట్టణంలో 1,344 గృహ నిర్మాణాలు వివిధ స్థాయిలో నిలిచిపోయాయని టిడ్కో అధికారులు కలెక్టరుకు వివరించారు. రేపల్లె పట్టణంలో ఎస్.పి.సి.ఎల్ కంపెనీ నిర్మిస్తుండగా రూ.120 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉండడంపై కలెక్టరు ఆరా తీశారు. అద్దంకి పట్టణంలో ఎల్అండ్‌టి కంపెనీ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆ సంస్థకు రూ.100 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం సంబంధిత ఏజెన్సీలకు నోటీసులు జారీ చేసినా పనులు మొదలు పెట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. తదుపరి సమావేశానికి ఏజెన్సీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. భూసేకరణకోసం అవసరమైన రూ.45 లక్షల నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. పట్టణ ప్రాంతాలలోని జగనన్న కాలనీలలో చేపట్టిన గృహనిర్మాణాలు 3 నెలలలోగా పూర్తిచేయాలని కలెక్టరు ఆదేశించారు. టిడ్కో కార్యనిర్వాహక ఇంజనీరు జి.ప్రసాదరావు, ఎల్.డి.ఎమ్ కృష్ణా నాయక్, మెప్మా పీడీ పి.వి.నారాయణ, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల భవనాన్ని వేగంగా నిర్మించాలి

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైద్యకళాశాల భవనాన్ని వేగంగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. బాపట్లలోని జమ్ములపాలెం సమీపంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్యకళాశాల భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యకళాశాల ప్లాన్, స్థలం, నిర్మాణ పనులను పరిశీలించిన తదుపరి నిర్మాణాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిర్మిస్తున్న వైద్య కళాశాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ప్రజల కోసం వైద్య కళాశాలను రూ.505 కోట్ల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. 60 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనం రూపుదిద్దుకుంటుందన్నారు. 330 పడకలతో వైద్య కళాశాల నిర్మాణం జరుగుతుండగా 2024లో వైద్య సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. వైద్యశాలతో పాటు వైద్య విద్యార్థుల తరగతి గదులు, విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా వసతిగృహాలు, భోజనశాల, వైద్య విద్యార్థులకు బోధించే అధ్యాపకులకు సైతం వసతిగృహాలు నిర్మిస్తున్నట్లు వివరించారు. భవన నిర్మాణాల పునాది, భూమి చదునుచేయడానికి అధిక

వ్యయం అవుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఇంజనీర్లు వివరించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి ఎస్.విజయమ్మ, ఏ.పి.ఎమ్.ఐ.డి.సి కార్యనిర్వాహక ఇంజనీరు బి.శ్రీధర్ ప్రసాద్, ఆర్.డి.ఓ జె.రవీందర్, తహశీల్దార్ సుధారాణి, డిప్యూటీ ఇ.ఇ భాగ్యలక్ష్మీ, సతీష్,సంస్థ ప్రాజెక్టు మేనేజరు ప్రవీణ్ ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ఉగ్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. ఏపి జెఎసి అమరావతి బాపట్ల జిల్లా నేతృత్వంలో జిల్లా చైర్మన్ సి.హెచ్.సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలంటూ మంగళవారం ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగలను ప్రభుత్వం పట్టించుకోకపోవటం సిగ్గుచేటని పరిష్కరిం చకుంటే జేఏసీతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి బి.జగదీష్ మాట్లాడుతూ ఏ రాజకీయా జండా లేకుండా ఉద్యోగుల సమస్యలే ఏజండాగా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కొనసాగుతున్న ఉద్యమం అని తెలిపారు. జిల్లా జనరల్ సెక్రెటరీ టి.రజనీకాంత్ మాట్లాడుతూ శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ హామీ ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు పి.నర్సారెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో దాదాపు 25 వేల మంది ఉద్యోగులకు 3 నెలలుగా జీతాలు రావడం లేదని వెంటనే విడుదల చేయాలన్నారు. రెవెన్యూ అసోసియేషన్ జిల్లా కోశాధికారి బి.ఓంకార్, సిటీ యూనిట్ అధ్యక్షులు షేక్. మహబూబ్, జిల్లా వైస్ ఛైర్మన్ వై.యస్.రావు, ఆర్టీసీ ఉద్యోగులు, వెటర్నరీ ఆక్ శాఖ ఉద్యోగులు, ఎడ్యుకేషన్ శాఖ ఉద్యో గులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులు, కో అపరేటివ్ శాఖ ఉద్యోగులు, ఐసీడీఎస్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మద్యం గొలుసు దుకాణాలు

మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అత్యధిక గ్రామాలలో మద్యం గొలుసు దుకాణాలు జోరుగా సాగుతున్నాయి. అద్దంకిలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు అత్యంత సమీపంలోనే కిచిడి, చికెన్ పకోడా హెూటల్స్ మాటున గొలుసు దుకాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా అరికట్టాల్సిన ఎస్ఈబి, పోలీస్ అధికారులు గొలుసు దుకాణాదారులు అందించే మామూళ్లు తీసుకుంటూ అటువైపు కన్నెత్తి చూడటంలేదనే విమర్శలు ఉన్నాయి. ప్రతి రోజూ మద్యం దుకాణాలు మూసివేసే ముందుగానే గొలుసు దుకాణాల దారులు పెద్ద మొత్తంలో మద్యంను కొనుగోలు చేసి నిల్వ ఉంచి ఎక్కువ ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. అద్దంకి ఎన్ఆర్‌టి రోడ్డులో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి ప్రతి రోజూ భారీ సంఖ్యలో మద్యం బాటిళ్ళను గొలుసు దుకాణాదారులు కొనుగోలు చేస్తున్నారు. పట్టణంలో సుమారు ఇరవైకి పైగా మద్యం గొలుసు దాకాణాలు ఉన్నాయి. ఇక గ్రామాలలో పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో నిబంధనలు గాలికి వదిలేసి ఎంత మద్యం కావాలన్నా ఇస్తుండటం, కొన్ని దుకాణాలలో సిబ్బంది వాటాలకు అలవాటుపడటంతో గొలుసు దుకాణాలు పెరిగేందుకు దోహదపడుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

మలేరియాపై అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి, తహశీల్దార్ ఎం.శిరీష అన్నారు.ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం అవరణలో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మలేరియా రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అందులో భాగంగా దోమలతెరలు వాడడం అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం లాంటి చర్యలు తీసుకోవాలన్నారు. చలిజ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పుల వంటివి లక్షణాలు ఉంటే మలేరియాగా గుర్తించవచ్చని ఇలాంటి లక్షణాలు ఎవరికైనా ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ఊహరాణీ, పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్, ఏఎన్ఎం లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మలేరియా రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చందోలు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లీలా కాంత్ అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక చందోలు పీహెచ్‌సీ ఆవరణలో మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.గ్రామాల్లో ఎవరికైనా చలి, జ్వరము, తలపోటు, ఒంటినొప్పులు ఉంటే మలేరియా లక్షణాలుగా గుర్తించవచ్చునని అలాంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మలేరియా వ్యాధి నివారణకు దోమతెరలు వాడాలని చెప్పారు.ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలవ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో నాగేశ్వరరావు, సూపర్వైజర్లు నరసింహారావు, శ్రీనివాసు, రుతమ్మ, సిబ్బంది జానీ, యూసుఫ్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కార్మికురాలు కృష్ణవేణి కుటుంబాన్ని ఆదుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్ల పురపాలక సంఘంలో విధినిర్వహణలో ఉన్న పారిశుద్ధ్య కార్మీకురాలు నిమ్మకాయల కృష్ణవేణి మృతిచెందటం బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. కృష్ణవేణి భౌతికాయానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ కమీషనర్ భానుప్రతాప్ దృష్టికి తీసుకువెళ్లామని సానుకూలంగా స్పందించారని తెలిపారు. విధినిర్వహణలో చనిపోయిన కృష్ణవేణి కుటుంబంలో ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కమీషనర్‌ను కోరినట్లు తెలిపారు.నివాళులర్పించిన వారిలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ తదితరులున్నారు.

టీడీపీ సాంకేతిక శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - చీరాల : క్లస్టర్స్, యూనిట్స్, బూతు కన్వీనర్లకు పార్టీ సాంకేతికత సమాచారం తెలుసుకునేందుకు సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోటానికి శిక్షణ కార్యక్రమం ద్వారా యాప్స్ డౌన్లోడ్ చేసుకొని కార్యకర్తలకు ఓటర్లకు పార్టీ అభిమానులకు సత్వర సమాచారం అందజేసేందుకు శిక్షణా తరగతులు దోహదపడతాయని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు మానం శ్రీనివాసరావు, జిల్లా ఆర్టీఎస్ అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా ఓటర్ వెరిఫికేషన్ ఇంచార్జ్ కర్పూరపు శాంతి బాబు, గుద్దంటే చంద్రమౌళి, గంజి పురుషోత్తం, కొమ్మనబోయిన రజిని, కంకణాల శ్యామ్, కౌత్రపు జనార్దనరావు, కూరపాటి పూర్ణ, బిట్రా చైతన్య, కాగిత ఆంటోనీ, గుత్తి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరాంజనేయ స్వామి తిరుణాల

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని పెదఅంబడపూడి గ్రామ సమీపంలోని చింతతోపులో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి 40వ వార్షిక తిరునాళ్ల బుధవారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక ఆకు పూజలు అభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేయనున్నట్లు వారు సూచించారు. టిడిపి,వైసిపి ఆధ్వర్యంలో భారీ విద్యుత్ ప్రభలు ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

1 నుంచి ఉచిత వేసవి ఫుట్ బాల్ శిక్షణ

విశాలాంధ్ర - చీరాల : జిల్లా క్రీడాభివృద్ధి ప్రాధికార సంస్థ బాపట్ల, చీరాల యునేటెడ్ ఫుట్ బాల్ క్లబ్ (సియుఎఫ్‌సి) చీరాల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా చీఫ్ కోచ్ కె.పాల్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని ఎన్ఆర్అండ్ పిఎం హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో మే ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉచిత వేసవి ఫుట్ బాల్ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వేసవి శిక్షణా తరగతుల ఆర్గనైజర్ బొనిగల ప్రేమయ్య తెలిపారు. ఆసక్తి కలిగిన ఫుట్ బాల్ క్రీడాకారులు ఆర్గనైజర్ బొనిగల ప్రేమయ్య చరవాణి సంఖ్య 8309607343, 9866802309కు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. శిక్షణ తరగతులు అనంతరం జిల్లా క్రీడాభివృద్ధి ప్రాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ వారిచే ప్రశంస పత్రం అందజేస్తారని శిక్షణలో ఉత్తమ ప్రతిభకనబర్చిన క్రీడాకారులకు ప్రోత్సహక బహుమతులు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఉదయం 5 నుంచి 8 వరకు నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులకు అల్పా హారం అందజేస్తారని తెలిపారు.

కర్లపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు

ఎమ్మెల్యే కోనకు అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర - కర్లపాలెం : వైసిపి అధినేత, సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బాపట్ల నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఎమ్మెల్యే కోనా రఘుపతి వెంట కర్లపాలెం మండల పార్టీ శ్రేణులు కలిసి మండల పరిధిలోని ఏట్ర వారిపాలెం పంచాయితీలో ఇంటింటికీ తిరిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ కార్యక్రమాలు నేడు రాష్ట్రం లో జగన్ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ విధానం వల్ల ఎంతో ధైర్యంగా ప్రజలలో తిరుగుతున్నామని చెప్పారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించామని తెలిపారు. ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలను సేకరించి గత ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్నామని తెలిపారు.

సంక్షేమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు సాగిస్తున్న కుట్రలను, విషప్రచారాన్ని ప్రజాక్షేత్రంలో తేటతెల్లం చేస్తూ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ముందుకు సాగుతున్నామని రఘుపతి స్పష్టం చేశారు. పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిండాయని లబ్దిదారులు చెబుతున్నారని.. తమ నమ్మకం, భవిష్యత్తు, జగనన్నే అని రఘుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామి రెడ్డి, జెడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు దోమలను అరికట్టాలి

విశాలాంధ్ర - రేపల్లె : మలేరియా మహమ్మారిని పారద్రోలేందుకు దోమలను అరికట్టాలని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు. అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మలేరియా నిర్మూలనకు కృషి చెయ్యాలని కోరారు. నిలువనీటిలో మలేరియా వ్యాప్తి చేసే దోమలు ఉంటాయని తెలిపారు. అందువలన ఇంటిలోను ఇంటి బయట నీరు ను దీర్ఘకాలంగా నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.

మత విద్వేషాలు రెచ్చగొడుతున్న అమిత్‌షాపై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ సంచలన కామెంట్ చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై కేసు నమోదు చేసి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు పఠాన్ రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం పాత బస్టాండ్ నందు కేంద్రమంత్రి అమిత్‌షా తెలంగాణలో ముస్లింల కార్పొరేషన్ రద్దు చేస్తానని వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు ధోనిపూడి దేవరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంట అంజిబాబు, మాజీ కేంద్రమంత్రి జెడి శీలం ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో మతసామరస్యాన్ని రెచ్చగొడుతూ బిజెపి మతపరమైన పార్టీగా అభివర్ణించుకోవడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి నాయకులు ముస్లింలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి రవిబాబు, దండు రేణుక, కట్ట లాజర్, కుమార్, బక్క రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం

విశాలాంధ్ర - చీరాల : పాలకులు కొన్నేళ్లుగా నాయీబ్రాహ్మణ అభివృద్ధికి జీవోలు తెస్తున్నప్పటికి ఆచరణలో విఫలమయ్యారని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో నాయీ బ్రాహ్మణులకు అన్ని దేవాలయాలలో సముచిత ప్రాముఖ్యతను కల్పించి అండగా నిలిచారని చీరాల వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. చీరాలలో డాక్టర్ హైమా సుబ్బారావు అధ్యక్షతన తాడేపల్లిలో జరిగే నాయి బ్రాహ్మణుల థాంక్యూ సీఎం కార్యక్రమాన్ని చీరాల గడియార స్తంభం సెంటర్లో జండా ఊపి బస్సులను వైఎస్సార్సీపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ ప్రారంభించారు. వెంకటేష్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయి బ్రాహ్మణులకు అనేక సంక్షేమ పథకాలను సమాజంలో మంచి గుర్తింపు ఇచ్చేందుకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. నియోజకవర్గ నాయి బ్రాహ్మణులకు నాతో పాటు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నేను ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. డాక్టర్ హైమ సుబ్బారావు మాట్లాడుతూ జీవో నెంబర్ యాబై ద్వారా నాయి బ్రాహ్మనులకు అట్రాసిటీ కేసు ప్రతి సంవత్సరం షాప్‌కి పదివేలు, ప్రతి దేవాలయంలోని పాలకమండలిలో ఒక సభ్యుడి, షాప్‌కి 150 యూనిట్స్ కరెంటు, దేవాల యాల్లో పని చేసే క్షౌవర వృత్తి దారులకు నెలకు 20వేల రూపాయల శాలరీ వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడివలస దేవరాజు, చీరాల పట్టణ అధ్యక్షులు మాచవరపు వెంకటేశ్వర్లు, వల్లూరి వెంకటస్వామి, మార్కాపురం వెంకట రామరావు,ఆతిన బోసు బాబు, కలవకూరి బాలశంకర్, నటరాజు, భీమవరపు కృష్ణ,మాస్టర్ వోలేటి మల్లికార్జున రావు,వల్లూరి శ్రీనివాస్‌రావు, మెడిసెట్టి సత్యనారాయణ, కొరవడ సత్యనారాయణ, పట్నాల శివ,చీరాల, పేరాల, వేటపాలెం నాయకులు పాల్గొన్నారు.